TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 106 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మార్చి 17, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## పదేళ్లుగా తెలంగాణను
# దోచుకున్న కేసీఆర్






కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు.

**- పీపుల్స్ మోటివేషన్ న్యూస్, నాగర్ కర్నూలు**





- ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది
- మరోమారు గెలుపు బీజేపీదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బీజేపీని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోదీ

2

## దేశంలో మోగిన ఎన్నికల నగారా

- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఏపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు



2

## ఢిల్లీ ఏపి భవన్ విభజన పూర్తి

- ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ
- విభజనను అంగీకరించిన ఇరు రాష్ట్రాలు

2


## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ
10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION
విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కేసీఆర్

**నాగర్‌కర్నూల్, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్దాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది కానీ, ఈ ప్రజల పరిస్థితులు బాగుపడ్డాయా అని అడిగారు. మోదీకి పూర్తి మెజారిటీ ఇచ్చి సేవ చేసే అవకాశం ఇచ్చినప్పుడే దేశంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ మెజారిటీ సీట్లు గెలిస్తే కాంగ్రెస్ కు వణుకువస్తుందని విమర్శించారు. రెండు పార్టీలు తెలంగాణను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ 2జీ స్కాం చేస్తే పాల్పడితే బీఆర్ఎస్ ఇరిగేషన్, భూ దందాలు చేసిందన్నారు. తెలంగాణలోను కమలం వికసించాలని మోదీ కోరారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డికె అరుణ, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు.

## లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.15 తగ్గింపు

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించింది. లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం రూ.15 తగ్గించింది. లక్షద్వీప్‌లోని ఆంద్రోట్, కల్పేని దీవుల్లో లీటరుకు రూ.15.3, కవరత్తి, మినికాయ్‌లో లీటరుకు రూ.5.2 తగ్గింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. దేశంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాక ముందే.. ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం శుక్రవారం (మార్చి 15) పెట్రోల్, డీజిల్ ధరలను రెండు రూపాయలు తగ్గించిన సంగతి తెలిసిందే. కేంద్ర పాలిత ప్రాంతంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ప్రకటించారు. లక్షద్వీప్ ప్రజలకు శుభవార్త అని ఆయన అన్నారు. ఆంద్రోట్, కల్పేని దీవుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 15.3, కవరత్తి, మినీకాయ్‌లో లీటరుకు రూ. 5.2 చొప్పున తగ్గాయి. ఆయన మాట్లాడుతూ.. 'ఇంతకుముందు నాయకులు కుటుంబ సమేతంగా సెలవుల కోసం ఇక్కడికి వచ్చి వెళ్లిపోయేవారు. లక్షద్వీప్ ప్రజలను తన కుటుంబంగా భావించిన తొలి నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ఒకరోజు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.2 తగ్గాయి. దాదాపు రెండేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర రూ.96.72తో పోలిస్తే ఇప్పుడు రూ.94.72 కాగా, డీజిల్ ధర రూ.89.62కి బదులుగా రూ.87.62గా ఉందని ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్ల ధర నోటిఫికేషన్ తెలిపింది.

# దేశంలో మోగిన ఎన్నికల నగారా

- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

# ఢిల్లీ ఎపి భవన్ విభజన పూర్తి

- ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ
- విభజనను అంగీకరించిన ఇరు రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**




దేశరాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పంచాయతీ వీడింది. ఏపీ భవన్ విభజనపై రెండు రాష్ట్రాలు అధికారికంగా అంగీకర ముద్రను వేశాయి. ఏపీ భవన్ విభజన పై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపడంతో లైన్ క్లియర్ అయ్యింది. దీంతో కేంద్ర హోం శాఖ అధికారంగా ఉత్తరువులు జారీ చేసింది. ఏపీ భవన్ లో తెలంగాణకు 8 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు శబరి బ్లాక్ 3 ఎకరాలు, పటౌడి హౌజ్ 5 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక ఏపీ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ కు మొత్తం 11 ఎకరాల 53 గుంటల భూమిని కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 5 ఎకరాల 78 గుంటల గోదావరి, స్వర్ణముఖి బ్లాక్ లు కేటాయించింది. నర్సింగ్ హాస్టల్ లో 3 ఎకరాల 35 గుంటలు, పటౌడి హౌజ్ లో 2 ఎకరాల 39 గుంటల భూమిని కేటాయించింది. ఈ మొత్తం ప్రతిపాధనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంగీకారం తెలిపాయి. ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన జరిగి దాదాపు పది సంవత్సరాల తర్వాత ఏపీ భవన్ విభజన అంశం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఏపీ భవన్‌ను విభజన చేస్తూ శనివారం కేంద్ర హోంశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ భవన్ విభజనపై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ అంగీకారం తెలిపింది. ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాల 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు.. ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇక తెలంగాణ త్వరలోనే కొత్త భవనాలను నిర్మించే అవకాశం ఉంది.

# కవిత భర్తతో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ మరో అడుగు ముందుకేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు తాజాగా నోటీసులు జారీ చేసింది. కవిత భర్తతో సహా కవిత వ్యక్తిగత సిబ్బంది అయిన మరో ముగ్గురికి కూడా ఈడీ అధికారులు నోటీసులు అందించారు. ఇప్పటికే వీరి నలుగురు ఫోన్లు సీజ్ చేశారు. శుక్రవారం కవిత ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. కవిత భర్త అనిల్ వ్యాపార లావాదేవీలపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు తాజాగా నోటీసులు జారీ చేసింది. కవితకు కోర్టు 7 రోజుల పాటు ఈడీ కస్టడీ ఇవ్వడంతో తదుపరి చర్యలకు బీఆర్ఎస్ పూనుకుంది. స్వయంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ రంగంలో దిగి.. ఢిల్లీలో అడ్వాకేట్స్ టీంను ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. న్యాయవాది సోమా భరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక లీగల్ సెల్ కవిత కేసు విషయంలో పని చేయనున్నారు. మరోవైపు ఈ కేసు కొలిక్కివచ్చే వరకూ కవిత కుటుంబసభ్యులు కొందరు ఢిల్లీలోనే మకాం వేయనున్నారట. ఇప్పటికే కొందరు మాజీ మంత్రులు ఢిల్లీకి షిఫ్ట్ కాగా.. ఎప్పటికప్పుడు ఢిల్లీ అప్‌డేట్స్‌ను ఆరా తెస్తున్నారు కేసీఆర్.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మార్చి । 17 । 2024


# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**నందికొట్కూరు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్, కౌన్సిలర్ వీరబొమ్మ రూపాదేవి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన స్మృతులను స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు అని అన్నారు. ఆంధ్రుల భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై చరిత్రలో నిలిచారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడుగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాగ సత్యనారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వి.ఆర్ శ్రీను, అలువాల రామ్మూర్తి, నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, కొవ్వురు పద్మ కుమార్, పార్థసారథి, ఎల్ఐసి శ్రీను వార్డు, రామాంజనేయులు, కౌన్సిలర్ లు అబ్దుల్ రవూఫ్, చెరుకు సురేష్,లాలు ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, జిల్లా ఎక్జిక్యూటివ్ సభ్యురాలు సులోచనమ్మ, మాధురి, వైసిపి నాయకులు బొల్లెద్దుల రామక్రిష్ణ, కురువ శ్రీను, బ్రహ్మయ్య, పి.రమేష్ తదీతరులు పాల్గొన్నారు.

# ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం




- **జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన**

**కర్నూలు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. శనివారం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ లోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాలలు వేసి నివాళులర్పించినారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదన్నారు.. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు పొట్టిశ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన చేసిన త్యాగం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ. చిల్డ్రన్స్ పార్క్ ఎండి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బండి సంజయ్ యాత్ర

**కరీంనగర్, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ముగిసింది. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. యాత్ర చివరి రోజున బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమాయానికి ప్రజాహిత యాత్రను ముగించారు సంజయ్. 2024 ఫిబ్రవరి 10వ తేదీన కొండగట్టు అంజన్నకు పూజలు చేసి మేడిపల్లి నుంచి ప్రజాహిత యాత్రను సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజలకు ఏం చేశారో వివరించేందుకే ఈ యాత్రను బండి సంజయ్ చేపట్టారు. కాగా ప్రస్తుతం కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సంజయ్ ఉన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

- **మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి**



**నందికొట్కూరు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని విద్యా నగర్ ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి విజయమ్మ అభ్యర్థన మేరకు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాలతో.. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి స్పందించి మంచినీటి బోరు వేయించడం జరిగింది. సుమారు 470 ఫీట్లు తవ్వగా 3 ఇంచుల నీరు పడింది. ఈ మంచినీటి బోరు వేయడం ద్వారా విద్యా నగర్ తో పాటు సుబ్బారావు పేట ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. వార్డు ప్రజలు సంతోషంగా వ్యక్తం చేస్తూ... బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి, దాసి సుధాకర్ రెడ్డి కి, కౌన్సిలర్ లు కొండ్రెడ్డి విజయమ్మ కి, చింతా లక్మీదేవి కి, వీరబొమ్మ రూపాదేవి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, వి.ఆర్ శ్రీను, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దోమలు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**దేవనకొండ, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని పి.కోటకొండ గ్రామంలో డెంగ్యూ కేసును పరిశీలించిన - జిల్లా మలేరియా అధికారి నూక రాజు ఈ రోజు పి.కోటకొండను జిల్లా మలేరియా అధికారి నూక రాజు గ్రామాన్ని సందర్శించి మలేరియా కేసును మరియు డెంగ్యూ కేసు పరిశీలించి చుట్టు ప్రక్కల దోమల మందును పిచికారి చేయించి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు పట్ల పరిసరాల పరిశుభ్రంగా ఉండేటట్లు ఉంచుకోవలి అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూపర్వైజర్ రంగస్వామి పంచాయితీ సెక్రటరీ సుంకన్న ఎఎన్ఎం లు ఎం.ఎల్.హెచ్.పి ఆశలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బడే సాహెబ్ స్వాముల వారి ఉరుసు ఉత్సవాలు



**గోనెగండ్ల, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో కొలువైన మహాత్మా బడే సాహెబ్ స్వాముల వారి ఉరుసు ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సన్నిధిలో పూలమాలలు, పూల చాదర్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.రేపు జియారత్ ఫాతిహాలకు ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# టీడీపీ అభ్యర్థిత్వంలో మార్పులు జరిగేనా?

- కోట్ల సుజాతమ్మ చూపు ఆలూరు వైపా ?
- కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కర్నూలు ఎంపి వైపు మొగ్గు చూపుతున్నాడా?





**డోన్, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు ఉమ్మడి జిల్లాలో టీడీపీ, వైసీపీ పార్టీలలో రాజకీయ వేడి రగులుతూనే ఉందనడంలో ఎటువంటి సందేహంలేదు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్తీగా డోన్ నుండి పోటీకి సిద్ధమైన కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గతంలో కర్నూలు ఎంపీ గా గెలిచి కేంద్రంలో రైల్వే ఉపమంత్రిగా చేయటంతో కర్నూలు నుండి ఎంపి గా పోటీ చేస్తేనే బాగుంటుందని తమ అనుయాయులు చర్చించుకుంటున్నారు. కర్నూలు పార్లమెంట్ లోనే ఉన్న ఆలూరులో కోట్ల సుజాతమ్మకు ప్రజాదరణ పెరగటంతో గెలుపు సులభమని,గత పది సంవత్సరాలుగా ప్రజల మధ్యనే ఉంటు, వారితో మమేకమై టీడీపీ ని మరింత బలోపేతం చేసిన వాళ్లలో సుజాతమ్మ ఒకరు. ఒకవేళ ఆలూరు లో సుజాతమ్మ బరిలోకి దిగితే గెలుపు ఖాయమని సమాచారం. ఒకవేళ కోట్ల కర్నూలు ఎంపి గా పోటీచేస్తే కర్నూల్ పార్లమెంట్ లో ఉన్నా ఏడింటిలో ఆరు నియోజకవర్గాల ప్రజల మద్ధతు కోట్లకే ఉంటుందని ప్రకాష్ రెడ్డి వర్గీయులు భావిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా వేడుకలు




**పెబ్బేరు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

పెబ్బేరు మునిసిపల్ పట్టణంలో 8వవార్డులో గల అంగన్ వాడి కేంద్రములో శనివారం పోషణ పోషణ పక్వడా వేడుకలు జరిపించారు. మార్చి 9వ తేది నుండి ఈ నెల 23వ తేది వరకు ఉంటావని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపినారు. ఇట్టి కార్యక్రమము ఉద్దేశించి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు బాలింతలు ఆరోగ్యకరమైన పోషకాలు ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి అలాగే ఆకుకూరలు, చిరుధాన్యాలు పాలు, గుడ్లు, చిన్న పిల్లలకు తినిపించి వారికి రక్తహీనత లేకుండా కాపాడాలని తల్లిదండ్రులకు తెలియజేయడమైనది. అలాగే అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం రిటైర్డ్ టీచర్ రామచందర్, చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ అధికారి సునీత, టీచర్ బుసి రెడ్డి, అంగనవాడి ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ, ప్రేమలత, స్వర్ణలత, రాధా, ఆశ కార్యకర్త లు ఇందిరమ్మ, సరళ, చెన్నమ్మ, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రలో భాగంగా, ప్రధానినరేంద్ర మోడీభారీ బహిరంగ సభ

- నాగర్ కర్నూల్ సభకు బయలుదేరిన రూరల్ మండల బిజెపి నాయకులు
- బిజెపి మాజీ మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో



**పెబ్బేరు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

పెబ్బేరు మండల పరిధిలోగల గ్రామల నుంచి శనివారం నాగర్ కర్నూల్ లో జరిగే విజయ సంకల్ప యాత్ర కు భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారు. విజయ సంకల్ప యాత్రకు, రూరల్ మండలం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు, రూరల్ మాజీ మండల అధ్యక్షుడు, భగవంతు యాదవ్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహనాయుడు, ఉపాధ్యక్షుడు దేవేందర్ నాయుడు,ప్రకాష్ శెట్టిమండల యువమోర్చా అధ్యక్షుడు గోవిందు నాయుడు, బూత్ అధ్యక్షులు కుబేరు లక్ష్మీనారాయణ, కార్యకర్తలు ప్రజలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం ఆదాయం రూ. 9.13లక్షలు



**బేతంచేర్ల, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు ,పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు,సేవ టికెట్లు,లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.9,13,895 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ ఓ ఎం.రామాంజనేయులు, ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు. కర్నూల్ జిల్లా కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఎం ఇ .రామకృష్ణుడు మరియు ఎం ఇ .విజయ భాస్కర్ గౌడ్ శ్రీ స్వామివారికి 2.670 కేజీల బరువు గల మూడు వెండి హారతులు ( నాగ హారతి, సింహ హారతి,కుంభ హారతి ) సమర్పించారు.నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం బీమునిపాడు గ్రామానికి చెందిన టి.మధు సుధన్ స్వామివారికి 230 గ్రాముల వెండి కిరీటం విరాళంగా అందచేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేసినట్లు వారు తెలిపారు.

## సబ్ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా రాయలసీమ శకుంతల

- శకుంతల నియామకం పట్ల పలువురు హర్షం



**కర్నూలు, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా రాయలసీమ శకుంతల ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గోరంట్ల శకుంతల రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే.. వీటితో పాటు నిరాశ్రయ మహిళల కోసం వసతి గృహాన్ని ఏర్పాటు చేసి అనేక మంది వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలకు ఆశ్రయం కల్పిస్తూ వారి రక్షణకు తోడ్పాటునందించారు.అంతే కాకుండా ఆమె లోక్ అదాలత్ మెంబర్ గాను, పోస్టల్ డిపార్ట్మెంట్లో ఆర్ఐసిసి కమిటీ మెంబర్ గా మహిళా సమస్యలపై కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాయలసీమ శకుంతల ను కర్నూలు సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు గా నియమించారు. శకుంతల నియామకం పట్ల పలు ప్రజా సంఘాలు, బీసీ సంఘాల నాయకులు హర్షం ప్రకటించారు.

## కౌన్సిలింగ్ విధానాన్ని అపహాస్యం చేసే ప్రభుత్వ సిఫార్సు బదిలీలు రద్దు చేయాలి - యుటిఎఫ్



**డోన్: మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలో ఉపాధ్యాయులు పోరాటాల ద్వారా సాధించుకున్న కౌన్సిలింగ్ విధానాన్ని అపహాస్యం చేస్తూ ప్రభుత్వమే సిఫార్సు బదిలీలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ప్రభుత్వ సిఫార్సు బదిలీలు రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు నరసింహుడు,జిల్లా కార్యదర్శులు బి వై సుబ్బరాయుడు,నరసింహారెడ్డి,జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి,డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డోన్ డివిజన్ ఆధ్వర్యంలో డోన్ మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న సమయంలో ఈ విధంగా సిఫార్సు బదిలీలు చేయడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందా అని ప్రశ్నించారు.ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీలు చేస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం అదే ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు వద్దని చెప్తున్న 117 జిఓ ని,అప్రంటిస్ విధానాన్ని ఎందుకు రద్దు చేయలేదని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగే కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే ప్రభుత్వ సిఫార్సు బదిలీలు వెంటనే రద్దు చేయాలని లేకుంటే ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు,సర్వజ్ఞ మూర్తి, గౌరమ్మ, శంషాద్ బేగం, జీవి శ్రీనివాసులు, ప్రసాద్, వేణుగోపాల్, సంజీవ రాయుడు, శ్రీనివాసరెడ్డి, రామాంజనేయులు, దాసు, మద్దిలేటి, శ్రీనివాసులు, రహీం, రామకృష్ణ , అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ వాసుల రుణం తీర్చుకుంటా.... ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

- శిల్పా సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం... ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



**నంద్యాల, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల ఎమ్మెల్యేగా తన విజయానికి కృషి చేసిన నడిగడ్డ ప్రాంతవాసుల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని తనవంతుగా శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు శనివారం ఉదయం స్థానిక ఐదో వార్డులో నడిగడ్డ ప్రాంతంలో శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్సీ ఇసాక్ భాష మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, స్థానిక వార్డు కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...నడిగడ్డ ప్రాంతంలో అత్యధికంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు జీవిస్తున్నాయని తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి రావడానికి ఈ ప్రాంత వాసులు ఆ యొక్క కృషి, సహకారం, ఆశీర్వాదం ఎంతో ఉందని అన్నారు. తనవంతుగా వారి రుణం తీర్చుకునే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంటే టిడిపి నాయకులు అడ్డుపడి చేపట్టకుండా చేశారన్నారు. అయితే నేడు అదే ప్రాంతంలో ఉన్న కొద్ది స్థలంలోనే నడిగడ్డ ప్రాంతవాసులందరికి సురక్షితమైన మంచినీటిని అందించేందుకు దాదాపు 3వేల లీటర్ల సామర్థ్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలు సాయంత్రం మూడు గంటల పాటుగా నీటి సరఫరా అందుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో గల్లీ దవాఖాన ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్స్ శాదిక్ పాషా, కలాం భాష సమద్ తబ్రేజ్ మాజీ కౌన్సిలర్ చాంద్ బి కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరమర్శ


**నర్సంపేట, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు శీలం సత్యనారాయణ సతీమణి శీలం శాంత ఇటీవల మరణించగా శనివారం రోజున నర్సంపేట టౌన్ ఐదవ వార్డులో గల వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంట రవికుమార్ తో పాటు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పలువార్డుల కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం | మార్చి | 17 | 2024
జనరల్ న్యూస్ 05

# సీతారాం నీ సత్కరించిన గంట





**నర్సంపేట, మార్చి 16 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సం పేట పట్టణంలో శనివారం రోజునా భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ప్రొ.అజ్మీర సీతారాం నాయక్ ఘన స్వాగతం పలికిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. భారతీయ జనతా పార్టీ లో చేరి మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లా నర్సంపేట మహబూబాబాద్ పార్లమెంట్ కి విచ్చేసిన సందర్భంగా శాలువ తో సత్కరించి ఘన స్వాగతం పలికిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్ చేరికల కమిటీ ఇన్చార్జ్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు కౌన్సలర్ శీలం రాంబాబు, కౌన్సలర్లుజుర్రు రాజు, మినుములు రాజు, వీరన్న,గోల్య నాయక్, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇన్చార్యులు బూత్ అధ్యక్షులు మహిళా మోర్చా నాయకులు యువమోర్చా నాయకులు సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బరిలో లాస్య సోదరి

- **పోటీలో ఉంటానని వెల్లడించిన నందిత**

**హైదరాబాద్, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఇక్కడ యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గానికి మే13 వ తేదీన పోలింగ్ జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో లాస్యనందిత బీఆర్ఎస్ నుంచి పోటీచేసి గెలుపొందగా.. బీజేపీ నుంచి శ్రీ గణెళిష్, కాంగ్రెస్ నుంచి గద్దర్ కుమార్తె వెన్నెల పోటీ చేశారు. ప్రస్తుతం కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండటంతో ఎవరు పోటీలో ఉంటారనే చర్చ నెలకొంది. కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యేల్ విడుదలైన రోజే ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. దీంతో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత పోటీలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. కంటోన్మెంట్ నుంచి తన పోటీపై దివంగత నేత సాయన్న కుమార్తె నివేదిత స్పందించారు. తనతండ్రి సాయన్నకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు తన సోదరి లాస్య నందితను గెలిపించారని, దురదృష్టవశాత్తు తన సోదరి ప్రమాదంలో మృతిచెందారని నివేదిత తెలిపారు. స్థానిక నాయకత్వం కంటోన్మెంట్ బరిలో ఉండాలని కోరుకుంటు న్నారని.. వాళ్లందరి మద్దతుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. రోవైపు బీజేపీ, కాంగ్రెస్ పోటీపై క్లారిటీ రాలేదు. ఒకవేళ పోటీచేస్తే బీజేపీ తరపున గత ఎన్నికల్లో పోటీచేసిన శ్రీగణెళిష్‌కు టికెట్ ఇస్తుందా... వేరే అభ్యర్థిని పోటీకి నిలుపుతుందా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ సైతం గద్దర్ కుమార్తెకు మళ్లీ టికెట్ ఇస్తుందా లేదా అనేదానిపై డైలమా కొనసాగుతోంది.

## బిజెపి నాయకులు దేశద్రోహులు

- **సిఎఎతో ప్రజల్లో చిచ్చు: సిపిఎం**

**మంగళగిరి, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

బిజెపి నాయకులు దేశద్రోహులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మంగళగిరిలో సిఏఏ ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నుండి పాత పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ సిఏఏను తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు పూనుకుందని విమర్శించారు. లౌకిక రాజ్యానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి పార్టీలు సిఏఏ పై మాట్లాడటం లేదని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సి ఏ ఏ ను సమర్థిస్తూ మాట్లాడడం దారుణమని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి తొత్తులుగా ఎవరిస్తున్న వైసిపి, టిడిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యతను సమగ్రతను కాపాడటానికి ప్రజలు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, ఎం సూర్యారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, వై నేతాజీ, కే నలిని కాంత్, ఎం రవి, ఎన్ భవన్ నారాయణ, ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, తాడేపల్లి మండల కార్యదర్శి డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి

- **కొడుకు రాఘవరెడ్డితో కలసి వచ్చి చేరిక**
- **కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు**

**అమరావతి, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కుమారుడు మాగుంట రాఘవరెడ్డి కూడా పార్టీలో చేరారు. ఒంగోలు పార్లమెంటు సభ్యుడిగా మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ఇప్పటికే మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రకటించారు. తాను మాత్రం రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆయన ఇటీవల ప్రకటించారు. వీరితో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, అద్దంకి వైసీపీ నేతలు బాచిన చెంచు గరటయ్య, కృష్ణచైతన్యలు కూడా టీడీపీలో చేరారు. వీరందరినీ చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో ఎంపీ మాగుంటకు టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నాలు చేశారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి.. అది సాధ్యం కాకపోవడంతో.. క్రమంగా వైసీపీకి దూరం అయిన మాగుంట.. ఆ తర్వాత టీడీపీ నేతలతో టచ్‌లోకి వెళ్లారు. ఒంగోలులో బలమైన అభ్యర్థి కోసం చూస్తున్న టీడీపీకి.. మాగుంట కుటుంబం నుంచి వ్యక్తి అయితే సరిపోతారన్న కారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని మిగిలిని అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో మాగుంట సూచనలను టిడిపి అధిష్టానం పరిగణలోకి తీసుకునే అవకాశాలుఉన్నాయి. టిడిపిలో చేరిన వెంటనే పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టిడిపి అభ్యర్దులతో మాగుంట సమావేశం కానున్నారు. 2014 ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. అప్పట్లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసిపి టికెట్‌పై పోటీ చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు? దీంతో విధిలేని పరిస్థితుల్లో టిడిపిలో చేరి బిజెపి-టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేసి కేవలం 15 వేల ఓట్ల తేడాతో మాగుంట ఓడిపోయారు? అయితే 2014 ఎన్నికల్లో టిడిపి ఎపిలో అధికారంలోకి రావడంతో మాగుంటను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీకి దించడంతో ఆయన గెలుపొందారు. ఆ సమయంలో మాగుంటకు మంత్రి పదవి ఇస్తారని ఆశించారు. అయితే చంద్రబాబు మాగుంటకు మంత్రి పదవి ఇవ్వలేదు. అనంతరం 2019 ఎన్నికల్లో మాగుంట తిరిగి వైసిపిలో చేరి ఒంగోలు పార్లమెంట్ నుంచి వైసిపి టికెట్‌పై పోటీ చేసి 2.14 లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు. తిరిగి 2024లో కూడా మాగుంట వైసిపి టికెట్‌పై పోటీ చేసేందుకు చివరివరకు పోరాడారు. అయితే ఆయనకు వైసిపి అధినేత, సియం వైయస్ జగన్ ఈసారి ఎంపి టికెట్ ఇచ్చేందుకు ససేమిరా ఒప్పుకోలేదు. మాగుంట కాంబినేషన్ అయితే ఒంగోలుతో పాటు మరో రెండు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్దులు గెలుపొందే అవకాశాలు ఉన్నాయని భావించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి మాగుంట కోసం చివరి వరకు పార్టీ అధిష్టానంతో పోరాడారు? అయితే బాలినేని ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఈసారి మాగుంట తనదారి తాను చూసుకున్నారు? ఫిబ్రవరి 28వ తేదిన మాగుంట పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మాగుంట రాగవ ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని అప్రూవర్ గా మారారు.

## కరీంనగర్ ప్రతిమలో భారీగా నగదు

- **తనిఖీల్లో రూ.6.67 కోట్లను స్వాధీనం**
- **ఆ డబ్బు వినోద్‌దే అంటూ ఆది శ్రీనివాస్ ఆరోపణ**

**కరీంనగర్, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

కరీంనగర్‌లో భారీగా నగదు పట్టుబడింది. పట్టణంలోని ప్రతిమ హోటల్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు.. రూ.6.67 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేశామని ఏసీపీ నరేందర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును కోర్టులో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. బీఅర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లు రాష్ట్రంలో అవినీతి అక్రమాలు భారీగా జరిగాయని ఆరోపించారు. కరీంనగర్ ప్రతిమ మల్టిప్లెక్స్ లో దొరికిన రూ. 6 కోట్ల 67 లక్షల డబ్బు ఎవరివని ప్రశ్నించారు. కేసీఅర్ అత్యంత సన్నిహితుడు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ దే ప్రతిమ హోటల్ అని చెప్పారు. ఆర్టీసీ స్థలంను లీజుకు తీసుకుని ప్రతిమ మల్టిప్లెక్సీ కట్టారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ రాకముందే విచ్చల విడిగా డబ్బుల పంపిణీ చేసేందుకు బీఅర్ఎస్ నేతలు ప్లాన్ చేశారని ఆరోపించారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న డబ్బులతో మళ్ళీ ఎంపీ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం కేసీఅర్ కుటుంబంకి కామధేనుగా మారిందన్నారు. కవిత అరెస్ట్ ఓ డ్రామా అని విమర్శించారు. లోక్ సభ ఎన్నికల కోసమే బీజెపీ, బీఅర్ఎస్ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. బీజెపీ, బీఅర్ఎస్ ఒక్కటే అని ప్రజలు అనుకుంటున్నారని బీజెపీ నేతలే గతంలో ఎన్నోసార్లు చెప్పారన్నారు. బీజెపీ, బీఅర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మరని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ఎంపీ స్థానాలు వస్తాయని చెప్పారు.

## లోక్‌సభ ఎన్నికల తరవాతే కాశ్మీర్ ఎన్నికలు

- **ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదన్న ఇసి**

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల తర్వాతనే జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. భద్రతా కోణంలో చూస్తే అక్కడ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడం సాధ్యం కాదని ఆయన తెలిపారు. శనివారం ఆయన 2024 సార్వత్రిక, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఏప్రికల 19 నుంచి ప్రారంభమై ఏడు దశలలో లెక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువతాయి. లోక్‌సభ ఎన్నికలతోపాటు జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలను ఎందుకు నిర్వహించడం లేదని విలేకరులు ప్రశ్నించగా అక్కడ ప్రతి అభ్యర్థికి భద్రతను సమకూర్చవలసి ఉంటుందని, దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలో అది సాధ్యం కాదని సిఇసి తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2023 డిసెంబర్‌లో జమ్మూ కశ్మీరు పునర్వస్థీకరణ చట్ట సవరణ జరిగిందని, అప్పటి నుంచే ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణ అంశాన్ని పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. 2019లో జమ్మూ కశ్మీరు పునర్వవస్థీకరణ చట్టం ఆమోదం పొందింది. 107 అసెంబ్లీ స్థానాల ఏర్పాటుకు అవకాశం ఉంద.ఇ అందులో 24 పాక్ ఆక్రమిత కశ్మీరులో ఉన్నాయి. పునర్విభజన కమిషన్ అక్కడకు వచ్చినపుడు సీట్ల సంఖ్యలో మార్పులు జరిగాయి. పునర్వవస్థీకరణ చట్టానికి, పునర్వభజనకు పొంతన కుదరడం లేదు. అది 2023 డిసెంబర్‌లో జరిగింది. 2023 డిసెంబర్ నుంచి మా పని మొదలైంది అని సిఇసి అన్నారు. పార్లమెంటరీ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని జమ్మూ కశ్మీరులోని అన్ని రాజకీయ పార్టీలు చెప్పాయని, అయితే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని పాలనా యంత్రాంగం తెలిపిందని ఆయన వివరించారు. ప్రతి నియోజవకర్గంలో 10-12 మంది అభ్యర్థులు ఉంటారని, మొత్తంగా చూస్తే 1000 మందికిపైగా అభ్యర్థులు ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థికి భద్రతను కల్పించాల్సి ఉంటుందని, ఈ సమయంలో అది సాధ్యం కాదని సిఇసి తెలిపారు. అయితే ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత సాధ్యమైనంత త్వరలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఒక్క ఛాన్స్ అన్నవారికి ఇక నో ఛాన్స్

- **ఎన్నికల షెడ్యూల్‌పై చంద్రబాబు ట్వీట్**

**అమరావతి, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల షెడ్యూల్ విడుదలపై టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్ చేశారు. జగన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది.. పోలింగే మిగిలిందని తెలిపారు. ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులే.. 5 ఏళ్లుగా 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఎదురు చూసింది ఈ రోజు కోసమేనని పేర్కొన్నారు. ఒక్క ఛాన్స్ ప్రభుత్వానికి ఇక నో ఛాన్స్ అని ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజాగళం వినిపించే రోజు వచ్చిందని అన్నారు. నవశకం వైపు ప్రయాణంలో తొలి అడుగుకు స్వాగతం పలుకుదాం అని చంద్రబాబు ట్వీట్ లో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. మే 13న అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలోని 175 అసెంబ్లీ సీట్లకు, 25 లోక్ సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ పేర్కొంది. జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని తెలిపింది. ఏపీలో ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని తెలిపింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## 1 శాతం ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ పెంపు

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం దేశీయ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఉద్యోగులకు భారీ శుభవార్త చెప్పింది.ఉద్యోగుల 17 శాతం వేతన సవరణ పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ బీమా రంగ సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. %ూ×జ% ఉద్యోగుల 17 శాతం వేతన పెంపు ప్రతిపాదనను అమలు చేయడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల ఉద్యోగుల జీతాలు పెంచిన కొద్ది రోజులకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. 2022 ఆగష్టు 1వ తేదీ నుంచి ఈ వేతన పెంపు అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా %ూ×జ%లో పనిచేస్తున్న 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. దీంతో పాటుగా మరికొన్నింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర లభించింది. 2010 ఏప్రిల్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన దాదాపు 24,000 మంది ఎల్ఐసీ ఉద్యోగుల నేషనల్ పెన్షన్ సిస్టమ్ కంట్రిబ్యూషన్‌ను చందాను 10 నుంచి 14 శాతానికి పెంచేందుకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు ప్రకటించింది. దీంతో పాటుగా పెన్షనర్లకు వన్ టైమ్ ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకూ కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో దాదాపు 30,000 మంది పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కుటుంబ పెన్షన్లను పెంచింది. ఇప్పటికే కేంద్రం 21,000 కంటే ఎక్కువ కుటుంబాలకు సహాయం చేసింది.గత కొన్నేళ్లుగా బ్యాంక్ ఉద్యోగులు కోరుతున్న జీతాలు పెంపు, వారానికి 5 రోజుల పని దినాల డిమాండ్ లను కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ డిమాండ్లకు సంబంధించి భారతీయ బ్యాంకుల సమాఖ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో బ్యాంకు ఉద్యోగుల వార్షిక వేతనం 17 శాతం పెరగనుంది. దీంతో పాటుగా ఇక మీదట వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయనున్నారు. 2022 నవంబర్ నుంచి జీతాల పెంపు అమల్లోకి రానుంది. వేతనాల పెంపుతో ప్రతి ఏడాది అదనంగా రూ. 8284 కోట్ల భారం పడనుంది. ఈ జీతాల పెంపు కారణంగా 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.

## అరుణ్ గోయల్ రాజీనామా నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం

**ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్**

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటనకు కొన్ని రోజుల ముందు ఎన్నికల సంఘం నుంచి వైదొలగాలని మాజీ ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శనివారం తెలిపారు.శనివారం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించిన రాజీవ్ కుమార్.. "అరుణ్ గోయెల్ చాలా విశిష్టమైన సభ్యుడు అని, ఆయన వైదొలగడానికి వ్యక్తిగత కారణాలు ఉంటే గౌరవించాలి" అని అన్నారు. అరుణ్ గోయెల్ మార్చి 9న ఎన్నికల కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి అరుణ్ గోయల్ పదవీకాలం 2027లో ముగియనుంది. గోయల్ రాజీనామా తర్వాత, మార్చి 14న జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఎన్నికల కమిషనర్‌లుగా నియమితులయ్యారు. జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధు, 1988-బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (%×ూూ%) అధికారులు. ఇద్దరూ వరుసగా కేరళ, ఉత్తరాఖండ్ కేడర్‌లకు చెందినవారు. శనివారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26న రెండో దశ, మే 7న మూడో దశ, మే 13న నాలుగో దశ, మే 20న ఐదో దశ, మే 25న ఆరో దశ, జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. .

## ఏపీ పాలకులు ఢిల్లీలో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విశాఖ కాంగ్రెస్ సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి

**అమరావతి, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో పాలకులు ఢిల్లీలో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానంలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న న్యాయసాధన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇక్కడి 25 ఎంపీ స్థానాలు మోదీ ఖాతాలోనే ఉంటాయి. జగన్, చంద్రబాబు రాష్ట్రంలో వేర్వేరుగా ఉన్నా.. ఢిల్లీలో మోదీ పక్కనే ఉంటారు . వారిద్దరూ పాలించాలను కుంటున్నారు గానీ ప్రశ్నించాలనుకోవట్లేదు అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత సమస్యల మీద పోరాడే నాయకులు కావాలి' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి కావాల్సింది పాలకులు కాదని, ప్రశ్నించే గొంతుకలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించండి అని కోరారు. మిమ్మల్ని ఎక్కువ అడగడం లేదు. 25 మంది ఎమ్మెల్యే లను, ఐదుగురు ఎంపీ లను ఇవ్వండి చాలు . షర్మిలమ్మ పోరాటం చేస్తారు అని హామీ ఇచ్చారు. ఎవరినైనా చొక్కా పట్టి ప్రశ్నిస్తారు. ఎలా మీ రాజధాని నిర్మాణం కాదో, ఎలా పోలవరం పూర్తికాదో, ఎలా విశాఖ ఉక్కును కొల్లగొడతారో చూసుకుంటారు. కంచె వేసి కాపాడుకుంటారు' అని ఆయన అన్నారు. వైఎస్ షర్మిల ఎప్పటికైనా ఏపీకి సీఎం అయి తీరుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.వైఎస్ షర్మిల సీఎం అయ్యే వరకూ తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ అంటేనే వై షర్మిలా రెడ్డి అని సంభోదించారు. ఏపీ ప్రజల కష్టాలు చూసి వైఎస్ షర్మిల ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఏపీ ప్రజలకు ప్రశ్నించే గొంతుకలు కావాలన్నారు. షర్మిలకు ఏపీ ప్రజలు అండగా నిలబడాలని.. చట్ట సభలకు కాంగ్రెస్ సభ్యులను పంపాలని పిలుపునిచ్చారు. షర్మిల నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. షర్మిలను ఏపీకి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎన్‌డిఎ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

- తిరిగి వస్తామంటే కాదన లేదు
- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు
- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

**న్యూఢిల్లీ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,- తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ంపతిబితబతజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు.ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నికల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేనలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు సీట్లు తీసుకోగా, బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలు తీసుకుంది. ఇక, పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు దక్కాయి.




# జగన్ పాలనకు.. కౌంట్ డౌన్ ప్రారంభం

- ఉన్మాది పాలనకు చరమగీతం పాడాల్సిందే
- ఎన్నికల కోడ్‌తో ఇక అరాచకాలకు అడ్డుకట్ట
- ఎన్డీఎకు దేశంలో 400 సీట్లు ఖాయం
- ఎపిలోనూ ఎన్డీఎకే అధికారం
- టిడిపి లీగల్ సెల్ సమావేశంలో చంద్రబాబు

**విజయవాడ, మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎపిలో జగన్ పాలనకు కౌంట్ డౌన్ మొదలయ్యిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇక అరాచక పాలనకు చరమగీతం పడినట్లేనని అన్నారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నాడు జనరల్ ఎలక్షన్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... చరిత్రలో నిలిచి పోయేలా దేశంలో ఎన్డీఏ 400కు పైగా సీట్లను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకాలం దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వం అరచాకాలకు తెరపడిందన్నారు. ఎన్నికల సంఘం తేదీల షెడ్యూల్ కూడా ఇచ్చిందని... వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సమర్ధవంతంగా అడ్డుకోవాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలబడాలి అనే స్లోగన్‌తో ముందుకు సాగుతామని తెలిపారు. ఇంకా 57 రోజులు పోలింగ్‌కు సమయం ఉందన్నారు. చరిత్ర తిరగ రాయబోతున్నామని సైకోను ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సైకో దురాగతాలను ప్రజలకు చెప్పాలని అన్నారు. ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేయాలని.. దుర్మార్గపు పాలనను తరిమి కొట్టాలని అన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సైకో పాలనను , సైకోని ఓడించడం ఖాయమన్నారు. కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందని ఉన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీలో కూడా రికార్డు స్థానాల్లో గెలుస్తామని ఏపీని అభివృద్ధి చేస్తామని అన్నారు. అన్ని వనరులను ఉపయోగించుకుని అభివృద్ధిలో ఆంధ్రాను అగ్రగామిగా మలుస్తామని వివరించారు. రాష్ట్రం హితం కోరి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తుతో వెళ్తున్నాయని అన్నారు. నేడు లీగల్ సమావేశాలు పెట్టుకుని పోరాటం చేసే పరిస్థితి ఉందన్నారు. తన పైనే ఎన్ని కేసులు పెట్టారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. అసలు ఎప్పుడు ఎక్కడ కేసు నమోదు అయ్యిందో తెలియదని చెప్పారు. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని అడిగి తనపై నమోదైన కేసులు తెలుసు కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ వల్లే నేటికీ న్యాయం బతుకుతుందని అన్నారు. పాలన, రాజకీయ, మీడియా వ్యవస్థలను న్యాయ వ్యవస్థ గాడిలో పెడుతుందని చెప్పారు. తనను అక్రమంగా అరెస్టు చేయడంతో నిద్రలేని రాత్రులు గడిపానని చెప్పారు. న్యాయ వాదులపై కూడా అన్యాయంగా కేసులు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టుకు వెళ్లి పరిస్థితిని వివరించి కేసులు కొట్టించుకునేలా చేశారని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని దారుణాలు చేశారో చూశాం. అభ్యర్థులను భయపెట్టి విత్ డ్రా చేయించారు. గెలిచిన వారిని కూడా ఓడినట్లు అధికారులతో ప్రకటించారు. ఈ చేతకాని సీఎం జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ ఉన్మాది నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి న్యాయవాదులు కూడా సంఘటితం కావాలి. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి. ప్రజలకు వాస్తవాలు వివరించి రాష్ట్రానికి మేలు చేయడంలో భాగస్వామ్యం కావాలి. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు జగన్ అమలు చేయలేదు. మేము అధికారంలోకి వస్తే 'న్యాయమిత్ర పేరుతో ఏడు వేల రూపాయలు ఇస్తాం. జగన్ రూ. వంద కోట్లు ఇస్తా అని, రూ. ఇరవై కొట్లు ఇచ్చారు. మేము రూ. వంద కోట్లు న్యాయవాదులకు ఇచ్చి తీరుతాం. మెడికల్ కోసం రూ. ఐదు లక్షలు, యాక్సిడెంట్ పాలసీ రూ. పది లక్షల ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుంది. అర్హులైన న్యాయ వాదులకు తప్పకుండా ఇంటి స్థలం ఇస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని దుర్మార్గపు చట్టం జగన్ తెచ్చాడు. దుర్మార్గుడు చేతిలో పాలన ఉంటే ఎంత దారుణమో... ఏపీపీఎస్సీ తీరు నిదర్శనం. రెండు సార్లు వ్యాల్యూషన్ చేసినా కోర్టు కొట్టేసిం దంటే జగన్ చేతకానిపాలనను అర్థం చేసుకోండి. నాతో కలిసి పోరాటం చేసే వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజుని వదలకుండా జగన్ ఇబ్బందులు పెట్టారు. అతని కోసం జాగారం చేసి కాపాడాం...లేకుంటే చంపేసేవారు. మన రాష్ట్రాన్ని కాపాడటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలి. మీలాంటి వాళ్లు చెప్పే మాటలు ప్రజలకు మరింత చేరువ అవుతాయి. మేధావులు అందరూ ఐక్యంగా బయటకి రండి.. రాష్ట్రం కోసం పని చేయండి. మన దేశం, మన రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండాలి. ప్రపంచానికి మన దేశం ఆదర్శం, దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలంటే ఈ మూడు పార్టీలతోనే సాధ్యం. ప్రతిరోజూ ప్రచారం కోసం కొంత సమయం కేటాయించి మార్పులో భాగస్వామ్యం కావాలి. టైటిల్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను మేము తప్పకుండా రద్దు చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

## దొంగ ఓట్ల కోసం వైసిపి కుట్ర

**నేడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్న మోడీ**

**విజయవాడ,మార్చి16 (పీపుల్స్ మోటివేషన్) :**

రాబోయే ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించుకోవడానికి వైసీపీ కుట్ర పన్నుతోందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆదివారం ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ ప్రారంభించ బోతున్నారని పురందేశ్వరి తెలిపారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనకు ప్రతి ఒక్కరూ బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇతర పార్టీలో సమర్థవంతంగా పనిచేసిన వారు తమ పార్టీకి ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. ఏపీలో వైసీపీ పాలనలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతుందన్నారు. మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి సీఎం జగన్‌రెడ్డి పాలిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఇక ఎన్నికలకు అడుగుపెట్టినట్లేనని చెప్పారు. జగన్ దుష్టపాలనకు చరమగీతం పాడాల్సిన బాధ్యత ప్రతి ఆంధ్రుడిపై ఉందని చెప్పారు. దొంగ ఓట్లు వేయించు కోవడానికి వైసీపీ సమయాత్తం అవుతుందన్నారు. వై నాట్ 175 అంటే దొంగ ఓట్లతో గెలుద్దామనే జగన్ ధీమాగా ఉన్నారని చెప్పారు. డీఎస్సీ పరీక్షలో పది లక్షల మంది ఎన్నికల్లో పాల్గొనకుండా ఉండాలనే ఎన్నికల సమయంలో పరీక్షలు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ సంఖ్య పెంచింది జగనే అని ధ్వజమెత్తారు. దుష్ట ఆలోచన కలిగిన ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. రోడ్లన్నీ గతుకుల మయం అయ్యాయని చెప్పారు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తును ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. తమ అభ్యర్థులకు సంబంధించి అధిష్ఠానం


# అంజీరాతో ఆరోగ్యం సరే.. నష్టాలేంటో తెలుసా?



అంజీరా పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. దీన్ని తినడం వల్ల శరీరంలో రక్తహీనత తొలగిపోతుంది. అత్తి పండ్లను పండు, డ్రై ఫ్రూట్‌గా తీసుకోవడం మంచిది. అయితే అత్తి పండ్లను తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలేంటో ఓ సారి పరిశీలిద్దాం.. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది: అత్తి పండ్లలో అనేక పోషకాలు ఉన్నాయి, ఇందులో పుష్కలంగా ఫైబర్ కూడా ఉంటుంది. దీని కారణంగా కడుపులో గ్యాస్. మలబద్ధకం వంటి సమస్య ఉండదు దీన్ని తినడం వల్ల పొట్ట సులభంగా క్లియర్ అవుతుంది. ఎముకలకు బలం: అత్తి పండ్లను తినడం వల్ల ఎముక సంబంధిత వ్యాధులు నయమవుతాయి, ఎందుకంటే ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. గుండెకు మేలు చేస్తుంది: ఫినాల్, ఒమేగా 3 లక్షణాలు తగినంత పరిమాణంలో ఉన్నందున అత్తి పండ్ల వినియోగం కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. అత్తి పండ్లను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్తహీనతలో ప్రయోజనకరమైనది: రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తి తన ఆహారంలో అత్తి పండ్లను చేర్చుకోవాలి. ఎందుకంటే ఇనుము, కాల్షియం తగినంత మొత్తంలో అత్తి పండ్లలో ఉంటాయి. ఇది శరీరం నుండి రక్త లోపాన్ని తొలగిస్తుంది. మీకు ఏ రకమైన అలర్జీ ఉంటే అప్పుడు మీరు అత్తి పండ్లను తినకుండా ఉండాలి. డయాబెటిక్ రోగులు అత్తి పండ్లను తినడం మానుకోవాలి ఎందుకంటే అత్తి పండ్లలో చాలా చక్కెర ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు హానికరం అత్తి పండ్లను ఎక్కువగా తినడం వల్ల దాని గింజలు పేగుల్లో కూరుకుపోయి అడ్డంకులు ఏర్పడి కాలేయం దెబ్బతింటుంది. అత్తి పండ్లను ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల దంతక్షయం ఏర్పడుతుంది. కాబట్టి అత్తి పండ్లను పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది.


# మధుమేహ వ్యాధిగ్రస్తులు

### ఏ పండ్లు తినకూడదో తెలుసా..?



మధుమేహం ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. దాని ప్రమాదం అన్ని వయసుల ప్రజలలో సంవత్సరానికి పెరుగుతోంది. మధుమేహం అనేది రక్తంలో చక్కెరలో అనియంత్రిత పెరుగుదల సమస్య. ఇది శరీరంలోని అనేక అవయవాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే షుగర్ లెవల్స్‌ను నియంత్రించేందుకు కొన్ని చర్యలను సీరియస్‌గా పాటించాలని ఆరోగ్య నిపుణులు అందరికీ సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మధుమేహ ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేయడం, నివారణ చర్యల గురించి వారికి అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని జరుపుకుంటారు. డయాబెటిక్ పేషెంట్లు తరచుగా ఆహార పదార్థాల గురించి అయోమయంలో ఉంటారు. ముఖ్యంగా ఏ పండ్లు తినాలి, ఏది తినకూడదు? అని ఆలోచిస్తూ ఉంటారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఏ పండ్లు ఉపయోగపడతాయో తెలుసుకుందాం? పండ్లలో ఉండే ఫైబర్ (కరిగే,కరగని రెండూ) జీర్ణక్రియను మందగించడం ద్వారా రక్తంలో చక్కెర పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది కొవ్వు, కొలెస్ట్రాల్ శోషణను కూడా పరిమితం చేస్తుంది. అందుకే డయాబెటిక్ పేషెంట్లు తమ డైట్‌లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచించారు. ఇవి బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ రెండింటినీ అదుపులో ఉంచుతాయి. కరిగే ఫైబర్ యాపిల్స్, అరటిపండ్లు, బ్రస్సెల్స్ మొలకలు, అవకాడోలలో లభిస్తుంది. ముదురు రంగు పండ్లు: ముదురు ఎరుపు, ఊదా, నీలం వంటి పండ్లు సాధారణంగా మంచి మొత్తంలో యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే సమస్యలను తగ్గించడంలో యాంటీఆక్సిడెంట్లు ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. బ్లూబెర్రీస్, యాపిల్స్ వంటి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. బెర్రీలు కూడా మీకు గొప్ప ఎంపిక. విటమిన్ సి, విటమిన్ కె, మాంగనీస్, పొటాషియం ఉన్న పండ్లను తీసుకోవచ్చు.

# జీడిపప్పు గురించి ఈ విషయాలు మీకు తెలుసా ?



డ్రై ఫ్రూట్స్ అనగానే అందరికీ మొదట గుర్తొచ్చేది జీడిపప్పు, బాదంపప్పు. జీడిపప్పును ఎక్కువగా తింటే కొవ్వు పెరిగి ఇంకా లావు అవుతారన్నది కేవలం అపోహ మాత్రమేనంటున్నారు నిపుణులు. అన్ని డ్రై ఫ్రూట్స్ తో కలిపి జీడిపప్పును కూడా తింటే.. సరైన పోషకాలు శరీరానికి అందుతాయి. కేవలం డ్రైఫ్రూట్స్ తోనే కాకుండా.. వివిధ రకాల వంటల్లోనూ జీడిపప్పును వాడుతుంటారు. డ్రైఫ్రూట్స్ రారాజు జీడిపప్పు. జీడిపప్పులో ప్రొటీన్, ఫైబర్, జింక్, మెగ్నీషియం, విటమిన్ బి, విటమిన్ కె, పొటాషియం వంటి ఎన్నో పోషకాలుంటాయి. జీడిపప్పును ప్రతిరోజూ ఒక మోతాదులో తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. మైగ్రేన్ తలనొప్పి, ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారు కూడా జీడిపప్పును తీసుకోవడం వల్ల మంచి ఫలితాలుంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరగరు. తగ్గుతారు. జీడిపప్పు తింటే ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. కంటిచూపు మెరుగవుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా తయారవుతాయి. సంతానలేమి సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. జీడిపప్పులో కొలెస్ట్రాల్ శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. తగిన మోతాదులో మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కొవ్వుపెరిగి శరీర బరువు పెరిగే అవకాశం ఉంది. అలాగే మలబద్ధకం సమస్య కూడా రావొచ్చు. నెయ్యిలో వేయించి ఉప్పు, కారం, మసాలాలు చల్లుకుని తింటే.. అది కాస్తా అనారోగ్యానికి దారితీయొచ్చు. అలాగని పచ్చిగా కూడా తినకూడదు. బాదంపప్పు మాదిరిగా.. నీటిలో నానబెట్టి తింటే.. దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రెడ్ రైస్ తిన్నారంటే ఆ రోగాలకు రెడ్ సిగ్నల్ పడ్డట్టే..!


ఈ మధ్యకాలంలో సాధారణ పాలిష్ చేసిన వైట్ రైస్ తినడంతో,వాటిలో ఉన్న అధిక కార్బోహైడ్రేట్ శరీరానికి ఎన్నో అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంది.వీటిని ముదుపుటలా తినడంతో అందులో ఉన్న కార్బోహైడ్రేట్స్ బ్యాలెన్స్ కాక అధిక బరువు పెంచడం,మలబద్ధకం, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకు పోవడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.అంతేకాక వీటిని తినడంతో మన రక్తంలోని గ్లూకోస్ లెవెల్స్ పెరగడంతో మధుమేహానికి గురి కావచ్చు.ఇటువంటి సమస్యలకు చెక్కు పెట్టడానికి రెడ్ రైస్ చాలా మంచిదని ఆహారనిపుణులు చెబుతున్నారు.అసలు ఈ రెడ్ రైస్ తినడం వల్ల ఎలాంటి రోగాలను దూరం పెట్టుకోవచ్చో తెలుసుకుందాం పదండి. ఎర్రబియ్యంలో ఆంథోక్యానిన్ అధికంగా వుండటంతో దానికి ఆ అందమైన ఎరుపు రంగు వస్తుంది.అంతే కాకుండా వాటిలో %దీ1,దీ%2,కాల్షియమ్,ఐరన్ పుష్కళంగా లభిస్తాయి.మరియు ఇందులో యాంటి ఫంగల్,యాంటి ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ అధికంగా వున్నట్లు పరిశోదనలు చేసి మరీ నిరూపించారు.ఆయుర్వేద చికిత్సలో ఈ బియ్యాన్ని రక్తశాలి శంభోదిస్తారు.దీనిలో పిత్త,వాత,కఫ దోషాలను తొలగించే లక్షణాలున్నట్లు పేర్కొన్నారు.



రక్తహీనతతో బాధపడే వారికి ఎర్రబియ్యంతో తయారు చేసిన డైట్ ని ఇవ్వడం వల్ల,ఇందులో పుష్కలంగా లభించే ఐరన్ కంటెంట్ రక్తహీనతను తగ్గిస్తుంది. సాధారణ తెల్లన్నం తినడంతో రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ మన రక్తంలో అమాంతం పెరిగి పోతాయి.దానివలన మధుమేహానికి గురవుతారు.డయాబెటిస్తో బాధపడే వారికి సైతం ఎర్రబియ్యాన్ని వారి డైట్ లో ఎలాంటి భయం లేకుండా ఇవ్వవచ్చు. ఎర్ర బియ్యంలోని సెలీనియం మరియు పొటాషియం ఎక్కువగా ఉండడం వల్ల,గుండె జబ్బులకు గురి కాకుండా ఉంటారు.ఏవైనా గుండె సమస్యలతో బాధపడే వారికి కూడా ఎర్రబియ్యంతో తయారుచేసిన పదార్థాలు ఇవ్వడం చాలా ఉత్తమం. సీజనల్గా వచ్చే రోగాలను తట్టుకోవాలంటే మన శరీరంలో రోగనిరోధక శక్తి చాలా ముఖ్యం.అటువంటి రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎర్ర బియ్యం తీసుకోవడం చాలా ఉత్తమం.ఇందులోని ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఫంగల్ గుణాలు రోగనిరోధకశక్తిని పెంచుతాయి. అన్నం తినే ఆహారంలో సరైన క్యాల్షియం లేకపోవడం వల్ల చాలామందికి కాల్షియం డెఫిషియన్సీ వచ్చి, ఎముకలు గుల్లబారుతూ ఉంటాయి.అటువంటి వారికి ఎర్ర బియ్యంలో ఉన్న కాల్షియం చాలా బాగా ఉపయోగపడుతుంది.ప్రతి ఒక్కరూ ఎర్రబియ్యాన్ని ఒక పూట ఆహారంగా తీసుకోవడం వల్ల,చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చలికాలంలో చిలకడదుంప తినడం వలన కలిగే ప్రయోజనాలు..?

చిలకడదుంప ఎక్కువగా చలికాలంలో వస్తుంటాయి. వీటిని ఈ కాలంలో తినడం వలన మన ఆరోగ్యానికి చాలా మంచిది. చిలకడదుంపలను డైరెక్ట్ గా ఉడికించుకొని తినవచ్చు లేదా కాల్చుకొని తినవచ్చు.అలాగే కూర, ఫ్రై, సాంబార్ లో కూడా వాడుకోవచ్చు. ఉడికించుకొని తింటేనే ఎక్కువ రుచిగా ఉంటాయి. ఇది తియ్యగా, రుచిగా కూడా ఉంటుంది. పిల్లలకు సాయంత్రం సమయంలో స్నాక్స్ కింద దీనిని పెట్టవచ్చు. ఆరోగ్యపరంగా చిలకడదుంప ఎంతో మంచిది. చిలకడదుంపను తినడం వలన మనం ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. చిలకడదుంపలో మన శరీరంలో వేడిని ఉత్పత్తి చేసే లక్షణాలు ఉంటాయి కాబట్టి చలికాలంలో మన శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. చలికాలంలో మన చర్మం తొందరగా పొడిబారుతుంది. చిలకడదుంప మన శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్ తో పోరాడి మన చర్మాన్ని కాపాడుతుంది. చర్మం మృదువుగా ఉండేలా చేస్తుంది. చిలకడదుంపలో ఉండే మెగ్నీషియం ఒత్తిడికి వ్యతిరేకంగా పోరాడుతుంది. మన మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. చిలకడదుంప తినడం వలన అది మన శరీరానికి వెంటనే శక్తిని కలిగిస్తుంది. అందుకే పూర్వకాలంలో చలికాలంలో ఉపవాసం ఉంటె శక్తి కోసం చిలకడ దుంప తినేవారు.చిలకడదుంప మన శరీరంలో బిపి ని కంట్రోల్లో ఉంచుతుంది. చిలకడదుంపలో ఉండే పొటాషియం మన శరీరంలో ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. చిలకడదుంప మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చిలకడదుంపలో ఉండే విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుతాయి. కాబట్టి ఈ కాలంలో విరివిగా దొరికే ఈ చిలకడ దుంపని వదలకుండా తినండి, మీ పిల్లలకు కూడా తినిపించండి.





# జీర్ణ సమస్యలని తరిమికొట్టే టిప్?

మలబద్ధకం అనేది మన మానసిక , శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రధాన సమస్య. మలబద్ధకం విశ్రాంతి లేకపోవడం, ఉబ్బరం ఇంకా జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. మలవిసర్జన అంటే మన శరీరాన్ని శుభ్రపరచడం. మనం ఏది తిన్నా కూడా అది జీర్ణమైనప్పుడు పోషకాలు శరీరంలోకి చేరి వ్యర్థ పదార్థాలు మిగిలిపోతాయి. ప్రేగు కదలిక శరీరం నుండి ఈ వ్యర్థాలను ఈజీగా తొలగిస్తుంది. శరీరం నిర్విషీకరణలో మలం ఖచ్చితంగా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు శరీరం పనితీరును బాగా మెరుగుపరుస్తాయి.చెడు ఆహారం, దిగజారుతున్న జీవనశైలి ఇంకా ఒత్తిడి మన ప్రేగు కదలికలను ఖచ్చితంగా చాలా ప్రభావితం చేస్తాయి. ఈ ప్రేగు కదలికలు తీవ్రమైతే, మీరు ఖచ్చితంగా మలబద్ధకం బారిన పడవచ్చు. మీ ప్రేగు కదలికలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతిరోజూ ఖచ్చితంగా ఎండుద్రాక్షను తినండి.ఎందుకంటే ఎండుద్రాక్ష వినియోగం మలబద్ధకం విషయంలో అద్భుత ప్రభావాన్ని చూపుతుంది.ఇది మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే పొడి ఆహారం. అందుకే అనేక వ్యాధులకు చికిత్స చేస్తుంది.ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి ఉన్నాయి, ఇవి శరీరాన్ని చాలా ఆరోగ్యంగా ఉంచుతాయి. మలబద్ధకాన్ని ఈజీగా నయం చేస్తాయి. ఎండుద్రాక్షలో ఫైబర్ చాలా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో ఖచ్చితంగా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి రోజూ తీసుకుంటే, కడుపులో గ్యాస్, అజీర్ణం, అసిడిటీ నుండి ఈజీగా ఉపశమనం పొందవచ్చు. ఎండుద్రాక్ష తీసుకోవడం అనేది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అందుకే మీకు ఎసిడిటీ సమస్య ఉంటే ఎండు ద్రాక్షను తీసుకోవాలి.జీర్ణ శక్తి కోసం సరైన ప్రేగు కదలికను కొనసాగించాలి. అలా చెయ్యాలంటే ఖచ్చితంగా ఎండుద్రాక్ష నీటిని త్రాగాలి. మీరు ఎండుద్రాక్షను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయం పూట ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి.ఇక మలబద్ధకం నివారణకు 9-10 ఎండుద్రాక్షలను పాలతో మరిగించి తినండి.ఈ మలబద్ధకం సమస్యను అధిగమించడానికి, ఎండుద్రాక్షను ఉదయం పూట ఖాళీ కడుపుతో ఖచ్చితంగా తినండి.



# నిద్రించినప్పుడు శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?





నేటి కాలంలో చాలా మంది ఏదో ఒక దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు తినే ఆహారంలో క్వాలిటీ తగ్గడంతో అనేక రోగాలు దరిచేరుతున్నాయి. అయితే ఒక్కోసారి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ముందు శరీరంలో కొన్ని మార్పులు వస్తుంటాయి. వీటిని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ వెంటనే అప్రమత్తం కాకపోతే తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నిద్రిస్తున్న సమయంలో ఈ లక్షణాలు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేకుంటే ఏం జరుగుతుందో తెలుసా? కాలం మారుతున్న కొద్దీ ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ ఆహారానికి బదులు వెస్టర్న్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారు. మరోవైపు వాతావరణంలో కాలుష్యం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చాలా మంది ఏదో ఒక జబ్బుతో బాధ పడుతున్నారు. ఇటీవల కాలంలో మధుమేహం, బీపీ లాంటి వ్యాధులు తప్పనిసరిగా మారుతున్నాయి. అయితే ఇలాంటి వ్యాధులు వచ్చే ముందు కొన్ని సంకేతాలు పంపుతాయి. కొన్ని లక్షణాల ద్వారా ఇవి రాబోతున్నాయని తెలుపుతాయి. శరీరంలో అన్నీ అవయవాలు ప్రధానమే. వీటిలో కాళ్ల పాదాలు కూడా ఇంపార్టెంటే అని చెప్పొచ్చు. పాదాల్లో ఉన్న నరాలు శరీరంలోని కీలక అవయవాలతో లింక్ అయి ఉంటాయి. కొన్ని వ్యాధులు నయం కావడానికి పాదాలను మర్దన చేస్తుంటారు. బరువు ఎక్కువగా ఉన్నవారు వాకింగ్ చేయడం వల్ల సమస్య కొంత వరకు నివారణ ఉండే అవకాశం ఉంది. అందుకు కారణం పాదాల్లో ఉండే నరాలు ప్రెస్ చేయడం వల్ల మిగతా అవయవాలపై ఈ ప్రభావం ఉంటుంది. అయితే పాదాల్లో కొన్ని సమస్యలు వస్తున్నాయంటే దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలుసుకోవాలి. ముఖ్యంగా వర్ష, చలికాలంలో పాదాలు చల్లబడడం కామన్. కానీ వేసవి కాలంలో కూడా పాదాలు చల్లబడుతున్నాయంటే అది సమస్యే అని తెలుసుకోవాలి. ఇది మధుమేహానికి ముందు వచ్చే లక్షణం అని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా నిద్రిస్తున్న సమయంలో కాళ్లలో తిమ్మిర్లు వస్తున్నాయంటే పలు రోగాలకు సంకేతం అని భావించాలి. అందువల్ల ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation






## పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.

## ఓం భీమ్ బుష్ ట్రైలర్ విడుదల

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హీరోలుగా.. 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. టీజర్, ఫస్ట్ సింగిల్‌తో పాజిటివ్ ఇంప్రెషన్‌ని క్రియేట్ చేసిన ఈ సినిమా నుంచి తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.



## రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు

వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మీ. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.

## వైభవంగా వెంకటేశ్ కూతురు వివాహం

టాలీవుడ్ సీనియర్ నటుడు దగ్గుబాటి వెంకటేష్ రెండో కుమార్తె హవ్యవాహిని వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. విజయవాడకు చెందిన డాక్టర్ పాతూరి వెంకటరామారావు కుమారుడు డాక్టర్ నిషాంత్ తో కలిసి హవ్యవాహిని ఏడడుగులు వేసింది. రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వివాహ వేడుక జరుగగా.. ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కాగా ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com